


## చలో హైదరాబాద్.. మహా ధర్నాకి..
# వేలాదిగా కదలిరండి

- ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి
- ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య

2

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 10, అక్టోబర్ 2024 పేజీలు: 04

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించటానికి బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు చెందిన మహిళా సిబ్బంది తీరొక్క పువ్వులతో బతుకమ్మలను తయారు చేసి తీసుకొచ్చారు. తీరొక్క పువ్వులతో, పసుపు కుంకుమలతో అలంకరించిన బతుకమ్మలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్ (స్థానిక సంస్థలు), నగేష్ (రెవెన్యూ)లతో కలిసి బతుక మ్మకు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ఆటపాటలతో ఐడిఓసి ప్రాంగణం పలకరించే విధంగా ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ పండుగ రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది





## జిల్లా పోలీసు కార్యాలయంలో
# బతుకమ్మ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ దంపతులు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఎస్పీ రావుల గిరిధర్ ఆయన సతీమణి అపర్ణ, కూతురుతో పాటు పోలీసు కుటుంబీకులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకుని కొలిచే పండుగ మిగతా 2లో..



## దసరా నవరాత్రుల వేడుకల్లో
# కూచిపూడి, భరతనాట్యం

2వ పేజీలో..









# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రత్యేకతను సంతరించకుందన్నారు. మానవాళిని ప్రకృతికి దగ్గర చేసే కార్యక్రమం బతుకమ్మ పండుగని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు గుర్తింపుగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాలు మనంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చక్కటి బతుకమ్మలను తయారు చేసిన వారికి బహుమతి ప్రదానం చేశారు. బతుకమ్మ సంబరాలను వచ్చే సంవత్సరం మరిత ఘనంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలకు  బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబురాల్లో జిల్లా గ్రామీణాభి వృద్ధి శాఖ పీడీ ఉమాదేవి, డిఎస్సీడిఓ నుషిత, జిల్లా సంక్షేమధికారి లక్ష్మమ్మ, ఇతర జిల్లా శాఖల అధికారులు, మెప్మా సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది. ఇతర మహిళా ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న సరస్వతి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ వెలువడి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పరీక్ష రాసి ఉద్యోగ నియామకాలకు ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ పోస్టులు సాధించిన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల ద్వారా హైదరాబాద్ కు తరలించి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ మేరకు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని జడ్చర్లకు చెందిన సరస్వతి ఎస్జిటి పోస్టుకు నియామకం కావడంతో మొదటి నియామక పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంత కుమారిలు ఆమెకు అందజేశారు.



## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి..)

బతుకమ్మ అని ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తామని అదే పువ్వులను దేవతగా కొలిచే సాంప్రదాయం మన తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతుకమ్మ అని ప్రపంచవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఎంతో ప్రాచుర్యం పొందాయని కొనియాడారు. బతుకమ్మ ఉయ్యాలో అనే పాటలో మహిళలు తమ కష్టసుఖాలు ప్రేమ స్నేహం బంధుత్వం ఆప్యాయతలు భక్తి భయం చరిత్ర పురాణాలు మేలవిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు డిసిఆర్బి డిఎస్పి కృష్ణ కిషోర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.






## దసరా నవరాత్రులు వేడుకలలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:**

కొండాపూర్ డివిజన్ న్యూ హఫీస్ పెట్  ప్రేమనగర్ బి బ్లాక్ కన్నారావు బస్తి పోచమ్మ గుడి ఆవరణంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన వ్యవస్థాపకులు సనాతని చంద్రశేఖర్. రంగన్న. రామ్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా గోల్డ్ మాన్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ పాల్గొని చిన్నారుల నాట్యం ప్రదర్శనలు చూసి వారిని అభినందించడం జరిగింది.. పిల్లలకు చదువుతోపాటు స్పోర్ట్స్  కూచిపూడి భరతనాట్యాలు ఇలాంటివి తల్లిదండ్రులు నేర్పించాలని వారిలో ఉన్న కళాను గుర్తించే విధంగా తల్లిదండ్రులు నడుచుకోవాలని  చిన్నపిల్లల తో పాటు ప్రతి ఒక్కరు మంచి డాన్స్ కార్యక్రమాలు చేశారని కొండ విజయ్ కొనియాడారు మరియు మెమొంటోలు ఇచ్చి అభినందించడం జరిగింది , ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.







## చలో హైదరాబాద్.. మహా ధర్నాకి.. వేలాదిగా కదలిరండి

- ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి
- ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ మహా ధర్నాకి రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల అందరూ వేలాదిగా తరలిరావాలని తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆటో డ్రైవర్ల బ్రతుకులు అగమ్య గోచరంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నవంబర్ 5వ తారీఖున ఇంద్ర పార్క్ లో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మహాధర్నా పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.